RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 74 పేజీలు - 08 మంగళవారం 10 ఫిబ్రవరి 2026

## మున్సిపల్ ఎన్నికల వేళ.. రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 9:** మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్దులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో మిగతా2లో...

# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

**• బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను మిగతా2లో...

# స్పీకర్ తీరుపై విపక్షాల ఆగరహం

- అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
- ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ మిగతా2లో...

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా...

- రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,ఫిబ్రవరి 9:** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. మిగతా2లో...

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



**తొలి అక్షరం/ఖమ్మం,ఫిబ్రవరి 9:** రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు మిగతా2లో...






# 11న మున్సిపల్ పరిధిలో సెలవు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 9:** ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
- 11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు





**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 9:** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతా ల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచా రంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్ని కలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. మిగతా2లో...

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే...

- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 9 :** రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మిగతా2లో...

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**తొలి అక్షరం/సిద్దిపేట,ఫిబ్రవరి 9 :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మిగతా2లో...

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి ఆధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

# స్పీకర్ తీరుపై విపక్షాల ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతు లు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు.

# అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

**తొలి అక్షరం/సిద్దిపేట,ఫిబ్రవరి 9:**

2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 9:** మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేల చూడాలన్నారు.


# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ పక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల పక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి.ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూ టీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకా రం, ప్ర త్యేకసమావేశంతోఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

# ముగిసిన జిహెచ్ఎంసి పదవీకాలం

- మేయర్ విజయలక్ష్మికి సన్మానం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి9:** నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా...


(మొదటి పేజీ తరువాయి)

ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# బీరప్పగడ్డలో 'రోడ్డు' కష్టాలు తీర్చండి

**● బీజేపీ యువ నేత,బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్**

**● జీహెచ్ఎంసీ అధికారులకు రాచకొండ శివకుమార్ వినతి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి9:** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలో అస్తవ్యస్తంగా మారిన రోడ్ల దుస్థితిపై బీజేపీ యువ నేత,బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ గళమెత్తారు. డివిజన్ వ్యాప్తంగా అధ్వానంగా తయారైన రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆయన సోమవారం జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు సమర్పించారు. **ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం:** ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్ల స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలమయమైన రోడ్ల కారణంగా నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.వర్షం కురిస్తే చాలు నీరు నిల్వ ఉండి, మురుగు పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొంటోంది. దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది అని ఆయన పేర్కొన్నారు. **తక్షణమే నిధులు మంజూరు చేయాలి:** ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఈ దారుల్లో నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడి, తక్షణమే స్పందించి కొత్త రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాంతాభివృద్ధి కోసం తన వంతు కృషిని ఎల్లప్పుడూ కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. **శివకు మార్‌కు స్థానికుల అభినందనలు:** తమ సమస్యలను అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న రాచకొండ శివకుమార్‌ను కాలనీ ప్రజలు అభినందించారు. కాలనీ పెద్దలు ఎల్లగొని పద్మమ్మ, ఎం.కె. వరమ్మ,నాగిళ్ల శ్రీనివాస్,బలం బీరప్ప, మద్దూర్ బిచ్చిరెడ్డి,కానుకుంట్ల కార్తీక్ రెడ్డితో పాటు రాజు, పవన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**● బోడుప్పల్ ఏఈ ఎన్.వేణుగోపాల్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి9:** రాబోయే కాలంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించే లక్ష్యంతో చేపడుతున్న వార్షిక నిర్వహణ పనుల కారణంగా బోడుప్పల్ సెక్షన్ పరిధిలోని పలు కాలనీల్లో మంగళవారం విద్యుత్ కోత విధిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఆపరేషన్ విభాగానికి చెందిన ఏఈ ఎన్. వేణుగోపాల్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ, 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల వద్ద విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే (పిఎంఐ) పనులను యుద్ధప్రతిపాదికన చేపడుతున్నట్లు తెలిపారు.ఈ మరమ్మతుల దృష్ట్యా వినియోగదారులు ముందస్తుగా అప్రమత్తమై తమ పనులను ప్రణాళికాబద్ధంగా చేసుకోవాలని ఆయన సూచించారు. **ప్రాంతాల వారీగా కోత వివరాలు: మొదటి విడత (ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు):** బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీ ఫీడర్ ద్వారా విద్యుత్ పొందే రాఘవేంద్ర కాలనీ, బృందావన్ కాలనీ, సాయి మారుతీ నగర్, ఉదయ లక్ష్మీ నగర్, కేశవ నగర్, సిద్ధార్థ స్కూల్ మెయిన్ రోడ్ మరియు ఆకృతి టౌన్‌షిప్ ప్రాంతాల్లో మూడు గంటల పాటు సరఫరా నిలిపివేయబడుతుంది. **రెండవ విడత (మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు):** ఇంద్రానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మారుతీ నగర్ ఫీడర్ కింద గల యాదవ బస్తీ, సుభాష్ నగర్, ఎస్సీ బస్తీ, మణికంఠ నగర్, మన్నాని కాలనీ, మారుతీ నగర్, టెలిఫోన్ కాలనీ, యాదాద్రి కాలనీ, సిద్ధివినాయక చిత్తారి నగర్, శ్రీ సాయి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం తర్వాత సరఫరా నిలిపివేస్తారు. నిర్వహణ పనులు పూర్తి కాగానే ఎటువంటి నోటీసు లేకుండానే సరఫరాను పునరుద్ధరిస్తామని,విద్యుత్ శాఖ సిబ్బందికి క్షేత్రస్థాయిలో ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.


# నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి సాక్షాలు

**● చిరుమర్తి లింగయ్య నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 9:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీలో విలేఖరుల సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెటీలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎండగట్టాము.బిఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో మంచి స్పందన, విశేష ఆదరణ లభిస్తోంది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలపై ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకుండా ఇన్ని రోజులు తప్పించుకున్నారు.ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటాం.చిట్యాల మున్సిపాలిటీకి కేసీఆర్ హయంలో తాము చేసిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే కనిపిస్తుంది.మేము మంజూరు చేసిన పనులను శంకుస్థాపనలు చేయడం, మేము తెచ్చిన నిధులను వారు తెచ్చాం అని గప్పాలు కొట్టడం తప్ప స్థానిక ఎమ్మెల్యే చేసిందేమీ లేదు.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అమృత్ స్కీమ్ కింద 29-09-2023 నాడు రూ.12.5 కోట్లు మంజూరు చేశాం.అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం తానే మంజూరు చేశానని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు.అభివృద్ధి, నిధుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.కేసీఆర్ హయాంలో చిట్యాల మున్సిపాలిటీకి మొత్తం రూ.45 కోట్లు మంజూరు చేశాం.ఆ నిధులతోనే చిట్యాల మున్సిపాలిటీని రాష్ట్రంలో అన్నిరంగాలలో అభివృద్ధి చేశాం..కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి రెండేళ్లు దాటినా ఉన్న నిధులను ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోలేదు..ఎన్నికలు వస్తేనే బతుకమ్మ చీరలు, రేషన్ కార్డులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు..అభివృద్ధి విషయాలు మాట్లాడలేక వ్యక్తిగత జీవితాలపై దూషణలకు దిగుతున్నారు..గత ఐదేళ్లలో చిట్యాల మున్సిపాలిటీలో తాము చేసిన పనులన్నీ ప్రజలకు తెలుసు..చిట్యాల మున్సిపాలిటీకి మీరు ఏం చేశారో చెప్పమని విసిరిన సవాల్‌ను ఇప్పటికీ స్వీకరించలేదు..చేసిన పనులు చూపించలేక చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ మాయ మాటలకు మోసపోకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను...

# రుద్రవరం యాదయ్యకు మద్దతుగా చిరుమర్తి ప్రచారం





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 9:** చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రుద్రవరం యాదయ్య కి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు ఇన్చార్జ్ రామన్నపేట టీఆర్ఎస్ మండల అధ్యక్షులు. పోషబోయిన మల్లేశం మాజీ మండలాధ్యక్షులు బందెల రాములు ఎన్నారం మాజీ సర్పంచ్ మెట్టు. మహేందర్ రెడ్డి జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ టిఆర్ఎస్ నాయకులు కోళ్ల కిషన్ రుద్రవరం సునీల్ తదితరులు పాల్గొన్నారు

# రామారపు భద్రమ్మ వారి పార్థివదేహానికి మాల వేసిశ్రద్ధాంజలి ఘటించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**● నెక్కొండ మేజర్ గాన పంచాయితీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన రామారపు లక్ష్మీ నారాయణ - క్రీ శే. రామారపు పుండరికం వారి మాతృమూర్తి రామారపు భద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతి పట్ల సంతాపం తెలిపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , మాజీ పిఎసిఎస్ చైర్మన్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్ , కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కొంకాల సాంబయ్య , మోటం కృష్ణంరాజు , లైసెట్టి వినయ్ , రామరపు రాము , పొట్లపల్లి వీరస్వామి, పోరాల్ల శీను , పెద్దకాసు మల్లయ్య, రామారావు లింగయ్య, మోరపాక విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే మాట ,ఒకే బాట మాట తప్పేది లేదు మడమ తిప్పేదే లేదు

**● నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**




**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భారీ రాలిని కాంగ్రెస్ పార్టీ వార్డ్ నెంబర్ల తరఫున నర్సంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద మొత్తంలో ర్యాలీ భారీ, రోడ్ షోలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధి నర్సంపేట లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి తప్పనిసరిగా ఉంటుంది. అని మాట తప్పని, మనమ తిప్పని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని సభ ముఖంగా రోడ్ షో లో ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలియజేశారు.

# కుష్టు వ్యాధి పైన అవగాహన ప్రతిజ్ఞ





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి9;** కొమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదినంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుష్టి వ్యాధి పైన అవగాహన ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ గోపాల్ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, ట్రీట్మెంట్, నివారణ చర్యల గురించి తెలియజేసినారు. వార్డ్ సభ్యులు, సెక్రటరీ, రామన్నపేట వైద్యధికారి డాక్టర్ అనిత ఏఎన్ఎం సాదియా, హెడ్ మాస్టర్ మురళీధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ వర్కర్ కళావతి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీలు




**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 9:** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ ఆయాలు టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి రాము అంగన్వాడీ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గట్టు లలిత తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు స్థానిక సిడిపిఓ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస పనికి కనీస వేతనం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కాల రేణుక, బోళ్ల కవిత వంగాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర మంజ్యా నాయక్ తండాలో రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం

**- సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్**



**తొలి అక్షరం/ నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్యా నాయక్ తండాగ్రామంలో గల సంగ్య తండా నుండి అజ్మీర మంగ్య తండా వరకు రోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించిన సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్, ఉపసర్పంచ్ అజ్మీరసుమన్ నాయక్, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు స్థానిక సర్పంచ్ ఎన్నకల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తూ ఈ మొరం పోయించినారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మురళి,గ్రామ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు రవినాయక్, హట్టు నాయక్ గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు యాకుబ్, చక్రు, ఈర్య, ఖిమ్య,భంగి మరియు సూర్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 9:**వేములవాడ మున్సిపాలిటీ 1,2,3 వార్డుల్ లు మున్సిపాలిటీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ నిర్వహించిన వేములవాడలి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా వేములవాడ మున్సిపాలిటీ వేములవాడ మున్సిపాలిటీ 1,2,3 మున్సిపాలిటీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ నిర్వహించిన వేములవాడలి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారితో పాటు పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేములవాడ మున్సిపాలిటీ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలి వేములవాడ మున్సిపాలిటీ కోఆర్డినేటర్

## కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మండల నాయకుల ప్రచార కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 9:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గన్నెబోయిన. సైదులు శ్రీలక్ష్మి తో రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూస. బాల కిషన్ రామన్నపేట సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కోళ్ల రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం

- సీనియర్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం
- 12వ వార్డు అభ్యర్థి దిలీప్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోనే సాధ్యమని సీనియర్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దిలీప్ కుమార్ కు మద్దతుగా ఆయన వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి, దిలీప్ కుమార్ కు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇబ్రహీం మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్ల స్వల్ప కాలంలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనుల కోసం సుమారు 1350 కోట్ల రూపాయల భారీ నిధులను మంజూరు చేయించారని గుర్తు చేశారు. వార్డుల్లో కనిపిస్తున్న సిసి రోడ్లు, అత్యాధునిక అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలే ఇందుకు నిదర్శనమని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వార్డును మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఎమ్మెల్యే ఆశీస్సులతో దిలీప్ కుమార్ ను గెలిపించుకోవాలని ఆయన వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.



## గణితంలో 'పెనుగొండ' కుర్రాడి గర్జన: జోనల్ స్థాయిలో అబ్దుల్ షఫీకి ప్రథమ బహుమతి


- వేదిక్ మాథ్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ.. మహర్షి విద్యాలయానికి గర్వకారణం
- చురుకైన మేధస్సుతో ట్రోఫీని ముద్దాడిన ఏడో తరగతి విద్యార్థి
- విద్యార్థిని అభినందించిన కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 09:** అంకెలకు అందని వేగంతో లెక్కలు కడుతూ.. గణితంలో తనదైన ముద్ర వేశారు మహబూబాబాద్‌కు చెందిన విద్యార్థి అబ్దుల్ షఫీ. కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన ఈ చిచ్చరపిడుగు, జోనల్ స్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని తన మేధాశక్తిని చాటారు. **మేధావుల పోటీలో అగ్రస్థానం:** బ్రెయిన్ డీ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జోనల్ స్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో మహబూబాబాద్‌లోని మహర్షి విద్యాలయం 7వ తరగతి విద్యార్థి అబ్దుల్ షఫీ పాల్గొన్నారు. అత్యంత క్లిష్టమైన గణిత ప్రశ్నలకు మెరుపు వేగంతో సమాధానాలు చెబుతూ, 7వ తరగతి విభాగంలో జోనల్ టాపర్‌గా నిలిచారు. ఈ ఘనత సాధించిన షఫీకి నిర్వాహకులు విజేత ట్రోఫీని అందజేశారు. **విజయాన్ని కొనియాడిన యాజమాన్యం:** షఫీ సాధించిన ఈ అద్భుత విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధా అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. "విద్యార్థుల్లో దాగి ఉన్న అసాధారణ ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు గొప్ప వేదికలు. షఫీ విజయం తన పట్టుదలకు, నిరంతర కృషికి నిదర్శనం. ఇలాంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, భవిష్యత్తులో షఫీ మరిన్ని శిఖరాలను అధిరోహించాలని" వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం వార్డ్ నెంబర్లకు సన్మానం

- మండల వార్డ్ నెంబర్ యాట -శ్రావణి- వినీత్



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ఇటీవల జరిగిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఎలక్షన్ లో వార్డు మెంబర్లుగా గెలిచిన ముద్రబోయిన శ్రీకాంత్ ,యాట శ్రావణి- వినీత్, మౌటం మౌనిక - కృష్ణంరాజు, చొప్పరి జ్యోతి-శ్రీకాంత్ లను సన్మానించిన ముదిరాజ్ సంఘం.మండలం అధ్యక్షులు తోట సాంబయ్య,మరియు కుల పెద్దలు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి సంకినేని రాజు,జంగం స్వామి, దుర్గాల కనకయ్య, యాట ఉప్పలయ్య, చొప్పరి సూరయ్య,చొప్పరి సమ్మయ్య, దుండి రాజు, దుండి మల్లయ్య, దుండి రాజేందర్, దుండి రణధీర్, చొప్పరి దూడయ్య, సందెనబోయిన, రవి కొమ్మాలు పెండ్యాల రాజశేఖర్, సందెలమైన సాయి, యాట నరేష్ చొప్పరి రాజకుమార్, చొప్పరి మధు, దుండి నిరంజన్,వీరన్ కుమార్,రాజ్ కుమార్ యాట యాకయ్య, యాట రాజేందర్, దుర్గయ్య ఐలయ్య తోట మురళి తోట భాస్కర్ తోట కుమార్, సోనబోయిన సంపత్, మట్టపల్లి సారంగపాణి, సురేందర్ సంకినేని ఉప్పలయ్య, చొప్పరి కృష్ణ, బిక్షం సురేష్, మరియు కుల పెద్దలు తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.

## PRTU TS ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/పెద్ద వంగర ఫిబ్రవరి 9:** PRTU TS ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి బుదారపు శ్రీనివాస్ గారు ముఖ్య అతిథి గా పాల్గొని వారు మాట్లాడుతూ సంఘాలు ఒక్కటీ గా ఉండి సమస్యలను సాధించుకోవాలని, దానితో పాటు పాఠశాలల ను పరి రక్షించు కోవాలని, సమస్య ల సాధనలో PRTU సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్ మాట్లాడుతూ 1971 లో మనం మహబూబాబాద్ పట్టణశీ లో సామల యాదగిరి గారిచే స్థాపించబడిన సంఘం, అత్యధిక సభ్యత్వం ఉన్న సంగం, ఉపాధ్యాయుల సమస్య ల సాదనే ధ్యేయంగా పనిచేసే సంఘం అని తెలిపారు. మండలజనరల్ సెక్రెటరీ మహమ్మద్ యకూబ్ పాషా గారు మాట్లాడుతూ౹౼ఖ సంఘ ఆవిర్భావశీ మన జిల్లా లోనే సామల యాదగిరి గారిచే స్థాపించా బడింది. ఉపాధ్యాయుల కలలకు బీజం పడిన రోజు ఈరోజు, ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఫలాలకు అంకురార్పణ జరిగిన రోజు ఈ రోజు కావున ఈరోజు సంతోష కరమైన రోజు, అదేవిదంగా౹౼ఖ రాష్ట్ర భవన్ నారాయణ గూడ హైద్రాబాద్ లో సామల యాదగిరి గారి విగ్రహ ఆవిష్కరణ మన మీాజ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారిచే జరిగింది, ఎన్నో సమస్యలు సాధించినప్పటికి ఇంకా సాధించవలిసినవి ఉన్నాయి పెండింగ్ ఙూ లు, PRC, 317,190,+ూ లు, పెండింగ్ బిల్లులు, టెట్, మొదలగునవి ఉన్నాయి. ఈ సమస్యలు సాధించాలి అంటే సంఘ బలోపేతనికి మనం అందరం కృషి చేయాలనీ, సంఘ పటిష్ట సమస్యల సాధనకు ఏకయిక మార్గం అని తెలియచేసారు. ఈయొక్క కార్యక్రమంలో రాష్ట్ర బాద్యులు శివరాత్రి అంజయ్య, సత్యనారాయణ,జిల్లా బాద్యులు శ్రీధర్, వేణుమాధవ్, వాణి, శ్రీను, రమేష్, మండల బాద్యులు విద్యాసాగర్, రజిత, బాల రాజు, ఉమాదేవి, సత్యనారాయణ, కవిరాజు,కన్న వెంకటశ్రీనివాసరావు, రాజలింగం, సదయ్య, కరుణ, సువర్ణ,అంబా భవాని, CRP సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడ్‌ప్లస్‌లో ఉద్యోగం కాదు.. బంధం! కీర్తి బర్త్‌డేను కుటుంబ పండుగలా మార్చిన సహోద్యోగులు

- నిజాంపేట్ మెడ్‌ప్లస్ స్టోర్‌లో భావోద్వేగాల నడుమ ఘన వేడుకలు
- "ఉదయం నుంచి రాత్రి వరకూ మేమంతా ఒకే కుటుంబం" స్టోర్ మేనేజర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 8:** నిజాంపేట్ పరిధిలోని మెడ్‌ప్లస్ మెడికల్ స్టోర్‌లో విధులు నిర్వహిస్తున్న కీర్తి బర్త్‌డే వేడుకలు అక్కడ పనిచేస్తున్న సహోద్యోగుల హృదయాల నుంచి పుట్టిన ప్రేమతో ఆత్మీయంగా నిర్వహించబడ్డాయి. స్టోర్ అంతా నవ్వులు, ఆశీర్వాదాలు, అభినందనలతో నిండిపోయి ఒక్కసారిగా ఇంటి వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా కీర్తి కేక్ కట్ చేస్తుండగా సహోద్యోగుల కళ్లలో కనిపించిన ఆనందం, ఆమెపై ఉన్న అభిమానం స్పష్టంగా కనిపించింది. కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ మాట్లాడుతూ, కీర్తి కొంతకాలంగా ఇదే స్టోర్‌లో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందిందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కలిసి పనిచేస్తూ, కష్టసుఖాలు పంచుకుంటూ మేమంతా ఒకే కుటుంబ సభ్యుల్లా మారిపోయామని తెలిపారు. డ్యూటీ సమయానికి మించి బంధాలను నిర్మించుకున్న ఈ మెడ్‌ప్లస్ స్టోర్‌లో, కీర్తి బర్త్‌డే వేడుకలు ఉద్యోగ ప్రదేశం కూడా ఒక కుటుంబంగా మారగలదనే సందేశాన్ని హృదయాలను తాకేలా చెప్పాయి.

## జిల్లా కేంద్రంలో గోరు భాయ్‌లకు సన్మాన కార్యక్రమం

- జై గోర్ భాయ్ జై మేరా మా యాడి జై సేవాలాల్
- చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ మంగమ్మ -శ్రీనివాస్
- చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత- బద్రు నాయక్








**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనువాస్, చిన్నకోర్పొల్ గ్రామ సర్పంచ్ అనిత -బద్రు నాయక్, ఉప సర్పంచ్ల కు సీక్వాడి గోర్ బంజారా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచుల కు సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా గ్రామ సర్పంచ్ లకు & ఉప సర్పంచ్ లక అందరికి సన్మానించడం జరిగింది. గోర్ బంజారా సమాజానికి చెందిన నాయకులు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు జాతీ ఐక్యత చాటాలని కోరుకుంటు. జై గోర్ భాయ్ జై బంజారా జై సేవలాల్.

## కేరళ (కొచ్చిన్)లో మెరిసిన షాద్‌నగర్ స్కేటర్లు

- 8వ జాతీయ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఘన విజయం
- ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘన సత్కారం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి09:** కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో నిర్వహించిన 8వ జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లులో షాద్‌నగర్‌కు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల వర్షం కురిపించారు. హైదరాబాద్‌షాద్‌నగర్‌లోని బీఎం స్కేటింగ్ అకాడమీ నుండి కోచ్ ఆర్. భాస్కర్ నాయక్ మార్గదర్శకత్వంలో పాల్గొన్న విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటి నాలుగు బంగారు పతకాలు సాధించడం విశేషం. పతకాలు అందుకున్న విజేతలు జెట్టా రిషి , జి. దేవాన్ష్ గౌడ్ ,ఎస్. శ్రీనిత్, జి. రిధాంక్ గౌడ్ లు బంగారు పథకాలు అందుకున్నారు. ఈ విజయంతో షాద్‌నగర్ ప్రాంతానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. చిన్న వయస్సులోనే కఠిన శిక్షణతో క్రీడాకారులు చూపిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. కోచ్ భాస్కర్ నాయక్ శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదల ఈ విజయానికి ప్రధాన కారణమని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన స్వగృహంలో క్రీడాకారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....షాద్‌నగర్ పిల్లలు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణం. క్రీడారంగ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. షాద్‌నగర్ నుంచి మరింత మంది జాతీయ, అంతర్జాతీయ ఛాంపియన్లు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు.

## ఇటు విద్యలో.... క్రీడారంగంలో సత్తా చాటుతున్న

# ఇండియన్ హెడ్స్ పాఠశాల



**ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల**

**చదరంగం టోర్నమెంట్ నిర్వహణ**

**ప్రతిభ చాటిన విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రధానం**

**క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం**

**ఇండియన్ హైడ్స్ పాఠశాల ఛైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మనోహర్**

**విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి**

**చదరంగం మాస్టర్ వాన రాసి జగన్ సూచన**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 09:** విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి , మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు.ప్రిన్సిపాల్ సునీతఅధ్యక్షతన వహించారు.మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్8 నుంచి అండర్16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ...పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు. చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు, మేధాశక్తి పెంపొందుతుందని, విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడారంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ అభివృద్ధికి కాంగ్రెస్‌కే ఓటు

**• ఎమ్మెల్యే శంకర్ అన్న నాయకత్వంలో ప్రగతి బాటలో షాద్ నగర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాజియా బేగం సర్వర్ పాషాకు మద్దతుగా 17వ వార్డులో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కేశంపేట మండలం మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు నుస్రత్, అలియా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వార్డు పరిధిలోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న నాయకత్వంలో షాద్నగర్ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి మరింత వేగం పుంజుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని స్పష్టం చేశారు.అలాగే 17వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కారాలు చూపుతామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలే తమ ప్రణాళికల కేంద్రబిందువని,గెలుపు తర్వాత వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

## ఆదర్శనగర్‌లో రామారపు భద్రమ్మ మృతి చెందగా పూల మాలవేసి నివాళులర్పించిన నెక్కొండ మండల మాజీ పిఎస్ఎస్ ఛైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఆదర్శనగర్ చెందిన రామారావు లక్ష్మీనారాయణ, కీ:శే. మాజీ వైస్ ఎంపీపీ రామారావు పుండరీకం వారి, మాతృమూర్తి రామారపు భద్రమ్మ , అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతి పట్ల సంతాపం తెలిపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, ఈదునూరి యాకయ్య, రామారపు భద్రయ్య, కందిక వెంకన్న, బొడ్డుపల్లి రాజు, మోరపాక విజేందర్, పైండ్ల కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 10వ వార్డులో కమలం జోరు.. భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్ దూకుడు ప్రచారం

**• ఇంటింటికీ చేరుకుంటూ ప్రజల ఆశీర్వాదం కోరుతున్న బీజేపీ అభ్యర్థి**

**• కేంద్ర ప్రభుత్వం నిధులతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** షాద్‌నగర్ మున్సిపాలిటీ 10వ వార్డులో బీజేపీ పార్టీ అభ్యర్థి భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్ ఎన్నికల ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధి హామీలతో ఆమె ప్రచారం కొనసాగుతోంది.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పథకాల వల్లే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని, అదే అభివృద్ధిని స్థానిక స్థాయిలో కూడా తీసుకురావాలంటే మున్సిపాలిటీలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పన బీజేపీతోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు.వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని, ప్రతి కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అండదండలతో 10వ వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తూ సుందరీకారంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సిపిఎంబిఆర్ఎస్‌సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

**• ఇంటింటి ప్రచారం నిర్వహించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంలి**





**తొలి అక్షరం /వైరా ఫిబ్రవరి 9:** వైరా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎంసిపిఐబిఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ప్రచారానికి చివరి రోజున వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ, 9వ వార్డులలో ఆయన ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వహించారు. 6వ వార్డు పరిధిలోని సుందరయ్య నగర్, 9వ వార్డు పరిధిలోని రాజశేఖర్ నగర్ ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా వైరా మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా రాజశేఖర్ నగర్‌లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపాలిటీ పాలకులు దీనిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ప్రజల పక్షాన నిలబడి స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే నిజాయితీ గల ప్రతినిధులుగా సిపిఎంసిపిఐబిఆర్ఎస్ కూటమి అభ్యర్థులు మాత్రమే ఉంటారని పేర్కొంటూ, వారిని గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో 9వ వార్డు అభ్యర్థి గుడిమెట్ల రజిత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, మెరుగు రమణ,సిపిఎం, బిఆర్ఎస్, టిడిపి నాయకులు బాణాల శ్రీనివాసరావు, కె. నరేంద్ర, మచ్చా నరేంద్ర, కొండబోయిన ఉమావతి, వజ్జా రామారావు, తాతా పద్మ, బాదావత్ శ్రీనివాస్ , బానోతు బస్సీలాల్ , తాళ్లపల్లి విజయ, బాజోజి రమణ, తోట కృష్ణవేణి, కంసాని మల్లిక, శ్రీదేవి, సుంకర భాస్కర్, నరేష్, అప్పారావు, ప్రసాద్, బోడపూడి వీరభద్రం, బాణాల వెంకట్రావమ్మ ,సుబ్రహ్మణ్యం , షేక్ బిలాల్ షేక్ మజీద్ బి రెహనా, రుద్రాక్షల వెంకటాచారి, నారికొండ అమరేందర్, ముత్తమాల విజయ రావు బాణాల కృష్ణమ చారి, యరమల మాధవ రెడ్డి,పగిడిపల్లి కాటయ్య ,సూరయ్య, పాల్గొన్నారు.

# మళ్లీ కెసిఆర్ పాలన కోరుకుంటున్న ప్రజలు

**9వ వార్డు విస్తృత ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**చేగురి వేణుగోపాల్‌కు మీ ఆశీర్వాదం అవసరం... ఓటుతో దీవించండి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** షాద్‌నగర్ మున్సిపాలిటీలో మళ్లీ టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ప్రభుత్వమే పీఠం దక్కించుకుంటుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎక్కడ చూసినా ప్రజలు మళ్లీ కెసిఆర్ నాయకత్వమే కావాలంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు నిత్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు.కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు పెరిగిపోయాయని ప్రజలే తమ వద్దకు వచ్చి చెబుతున్నారని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లినప్పుడు సమస్యలే వినిపిస్తున్నాయని, వాటి పరిష్కారం టిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 9వ వార్డు అభ్యర్థి చేగురి వేణుగోపాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దారి చూపాలని ఓటర్లను అంజయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఓటు మీ హక్కు మాత్రమే కాదు, మీ భవిష్యత్తు కోసం తీసుకునే నిర్ణయం. అభివృద్ధి, సంక్షేమం కోసం కార్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలతో 9వ వార్డులో టిఆర్ఎస్ జోరు కనిపించింది.

# సరూర్‌నగర్ స్టేడియంలో 5 అంతర్జాతీయ స్థాయి కుంఫుకరాటేటైక్వాండో పోటీలు

**అహ్మద్ ఖాన్ మాస్టర్ శిక్షణలో మెరిసిన శిష్యులు**

**న్యూ పవర్ కుంఫు కరాటే అకాడమీకి 19 బంగారు పతకాలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి09:** సరూర్‌నగర్ స్టేడియం వేదికగా ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే & కుంఫుటైక్వాండో ఛాంపియన్షిప్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే, కుంఫు, టైక్వాండో విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.శారీరక దృఢత్వం, మానసిక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.ఈ పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ) శిక్షణలో తయారైన 19 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, అందరూ ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ బంగారు పతకాలు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో న్యూ పవర్ అకాడమీ విద్యార్థులు సాధించిన విజయం షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచింది.శిష్యుల విజయం వెనుక గురువుల కఠిన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర ప్రోత్సాహమే ప్రధాన కారణమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు .ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో కేవలం శక్తినే కాదు, ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, జీవన విలువలను పెంపొందిస్తాయి.నా విద్యార్థులు సాధించిన ఈ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు.న్యూ పవర్ అకాడమీ విద్యార్థుల ఈ ఘన విజయంతో షాద్‌నగర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో అందుకోవడంతో ప్రముకులు అభినందించి శాలువాతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కుంఫు విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటిన వారు హర్షిత్, ప్రేమ్ కుమార్, నిత్విక్, చెర్రీ, లక్కీ, అజ్మ, జన్యన , ఈషిక, గణేష్, కమల్ దత్తు, జితేందర్, విగ్నేష్, గౌతమ్ వీరందరూ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు అందుకున్నారు.



# మచ్చ సురేష్‌ను ఐదో వార్డ్ కౌన్సిలర్‌గా గెలిపించండి

**● బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి ● మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలి ● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 9: తొర్రూర్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదవ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థి మచ్చ సురేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఐదవ వార్డ్ ఓటర్లను కోరారు. ఛాంబర్ అధ్యక్షునిగా రెండ వ సారి గెలిచి వ్యాపారస్తులకు చేదోడు వాదోడుగా ఉన్న మచ్చ సురేష్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాడని మచ్చ సురేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేసినారు. ఓటర్లు మచ్చ సురేష్ కు జై కొడుతూ సురేష్ కార్ గుర్తుకు ఓటేస్తామని అన్నారు. అభ్యర్థి సురేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తొర్రూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని రెండుసార్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ఎన్నికై చాంబర్ అభివృద్ధికి తోడ్పడ్డానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఐదో వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, ఐదో వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి,కోసం,పాటుపడతానని ప్రజలకు వాగ్దానం చేసినారు. ఐదో వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలరని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మచ్చ సురేష్ ఐదో వార్డు ప్రజలతో అన్నారు. పెన్షన్లు గాని ఇల్లు లేని వారికి ఇల్లు కానీ, ఏ ఆపద వచ్చిన కలవండి, మీ సమస్యలు నా సమస్యగా పరిష్కరిస్తా.కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మైనార్టీతో గెలిపించాలని కోరారు.

# చెస్ టోర్నీలో యూనిక్ విద్యార్థుల ప్రతిభ

**● ప్రిన్సిపల్ నరేందర్ అనురాధ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సత్కారం**

**● రాష్ట్ర స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలి: చదరంగం మాస్టర్ జగన్**

**● చెస్ టోర్నీలో ట్రోఫీలు గెలిచిన సాత్విక్, రాధిక, బన్నీ**



తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09: క్రీడా రంగంలో యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఆదివారం ఇండియన్ హైట్స్ పాఠశాలలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్‌లో యూనిక్ విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో పలు స్థానాలు దక్కించుకుని ట్రోఫీలు సాధించారు.అండర్-14 విభాగంలో సాత్విక్ చౌదరి మూడు పొజిషన్ స్థానాలలో మొదటి స్థానంలో నిలిచి ప్రతిభ కనబరచగా, అండర్-12 విభాగంలో రాధిక, చక్లీ బన్నీ నాలుగు పోసిషన్ అత్యుత్తమ ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచి ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు అందుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచనలు, నిరంతర సాధన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా విజేతలను యూనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్, అనురాధ మరియు చెస్ మాస్టర్ జగన్ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అగ్గనూరు బస్వం కాంగ్రెస్ 'హస్తం'.. 23వ వార్డు దిగ్విజయం దిశగా...

**● షాద్‌నగర్ 23వ వార్డు బస్వం అభివృద్ధి వాగ్దానాలతో ముందుకు.. శంకర్ అండ**



తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09: అగ్గనూరు వంశం పేరును నిలబెడుతూ రాజకీయంగా మరో అడుగు ముందుకు వేశాడు.. కౌన్సిలర్ గా గెలిచేందుకు వార్డు అభ్యర్థిగా రంగంలోకి దిగాడు.. కాంగ్రెస్ అభయ"హస్తం".. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు.. సోదరుడు అగ్గనూరు విశ్వం సహకారంతో విజయం దిశగా దూసుకుపోతున్నాడు. షాద్ నగర్ పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అగ్గనూరు బస్వం ప్రయాణమిది. కాంగ్రెస్ తరపున రంగంలోకి దిగిన బస్వం క్రమక్రమంగా ఉంచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. వార్డు పరిధిలోని వీరశైవ సమాజం సభ్యులతో పాటు, వ్యాపారులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున సహకరించడంతో దిగ్విజయవంతంగా ముందుకు సాగుతున్నాడు. వార్డు ప్రజలు కూడా అతని పట్ల ఆదరణ కనబరుస్తుండడం విశేషం.



**అవకాశం ఇస్తే అభివృద్ధి..: అగ్గనూరు బస్వం** తనకు అవకాశం కల్పిస్తే 23వ వార్డు ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి అగ్గనూరు బస్వం అన్నారు. ఇంకేంటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో వార్డుల అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గతంలో రహదారులు వేయించామని అన్నారు. భవిష్యత్తులో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# టీఎన్జీవో సంఘంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**● టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్**

వెలుగు దినపత్రికలో తేదీ. 8.2.2026 నాడు "టీఎన్జీవో నేతలా మజాకా" అనే పేరు మీద ప్రచురితమైన వార్తను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, కార్యదర్శి గాజే వేణుగోపాల్ లు తీవ్ర స్తాయి లో ఖండిస్తున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు. 80 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సంఘం ఎల్లప్పుడూ ఉద్యోగుల హక్కుల సాధనలోనే కాకుండా 610 జీవో ను సాధించి అంతిమంగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణను సాధించిన సంఘంగా చరిత్రలో గుర్తింపు ఉన్న సంఘం మీద అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం...తెలంగాణ రాష్ట్రంలో 80 సంవత్సరాల చరిత్రకు మసక తెచ్చిన వార్త లో నిజాలు లేవని టీఎన్జీవో సంఘంలో గెజిటెడ్ అధికారులు ఎవరు లేరని గతంలో ఎన్జీవో కేడర్ లో ఉండి గెజిటెడ్ స్టేటస్ కు ఇచ్చినప్పటికీ సర్వీస్ నిబంధనలు మార్పు చేయకుండా, గెజిటెడ్ స్కేల్ ఇవ్వకుండా కేవలం పేరుకే గెజిటెడ్ స్టేటస్ ఇవ్వడం వల్ల ఉపయోగం లేదని ఆ కేడర్ లను టీఎన్జీవో సంఘంలో కొనసాగడానికి ప్రభుత్వం డిప్యూటీ తహశీల్దార్లకు టీఎన్జీవో సంఘం లో కొనసాగడానికి అనుమతించింది కనుక అదే పద్ధతిలో సూపరింటెండెంట్ కేడర్ కు ప్రమోషన్స్ వచ్చేవిధంగా అదనపు గెజిటెడ్ పోస్టులను మంజూరు చేయకుండా కేవలం అప్గ్రేడ్ చేసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, అకౌంట్స్ ఆఫీసర్స్ గా పేరును మార్చి గెజిటెడ్ స్కేల్ ఇవ్వకుండా సర్వీస్ నిబంధనలను చేయకుండా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా గెజిటెడ్ అధికారి స్తాయికి పెంచడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదు కనుక ఏ ఏ పోస్టులు గెజిటెడ్ స్థాయిని కల్పించిన పోస్టులను టీఎన్జీవో సంఘంలో కొనసాగించేటట్లు 2010 లోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినాము కనుక వాళ్ళు టీఎన్జీవో సంఘంలోనే కొనసాగుతున్నారు...ఒకవేళే అలాంటి అవకాశం లేకుంటే టీఎన్జీవో సంఘం పేరును తెలంగాణ నేటివ్ గవర్నమెంట్ ఆఫీసర్స్ యూనియన్ గా మార్చడానికి కూడా స్టాండింగ్ కౌన్సిల్ లో తీర్మానంచేసి ప్రభుత్వ అనుమతికి పంపించడం జరిగిందని ఇందులో మిగతా సంఘాలకు అభ్యంతరం ఎందుకు ఉండాలని ప్రశ్నిస్తూ దేశ రాజ్యాంగాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అనేక సార్లు సవరణ చేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ మా సంఘం లో కూడా సమయ సందర్భంగా మార్పులతో సవరణ ప్రతిపాదించినదాని మీద దుర్మార్గంగా వార్తలు వాయిస్తున్న వారెవరో మాకు తెలుసని సమయం వచ్చినప్పుడు వాళ్ళ సంగతి నీ ప్రజాస్వామిక పద్ధతిలో ఎదుర్కొంటామని తెలిపారు.ప్రతి ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ స్తాయి పోస్టులను రద్దు చేసి గెజిటెడ్ అధికారుల సంఖ్యను పెంచడం,కొత్త జిల్లాలు,జోనల్ పోస్టులలో కన్ఫ్యూషన్ చేయడం, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పే స్కేల్సును పెంచకపోవడం,ప్రమోషన్ ల కోసం అదనపు గెజిటెడ్ పోస్టులను మంజూరు చేయకపోవడం,గెజిటెడ్ ఉద్యోగులకు అనువల్ సర్వీస్ వెరిఫికేషన్ పేరిట, డి పీ సి ల పేరిట,గెజిటెడ్ ఉద్యోగులకు సమ్మెలు చేసే హక్కు లేకపోవడం లాంటి అనేక కారణాలతో టీఎన్జీవో సంఘంలో చర్చించిన తర్వాతనే గెజిటెడ్ స్టేటస్ లో చేర్చిన ఉద్యోగులను టీఎన్జీవో సంఘంలో కొనసాగించడానికి ప్రభుత్వ అనుమతి తోనే చేస్తున్నాము తప్ప వేల కోట్ల ఆస్తులు టీఎన్జీవో సంఘానికి ఉన్నట్లు నిరూపించాల్సిన బాధ్యత వెలుగు పత్రిక తీసుకోవాలని, ప్రభుత్వాల సహకారంతో పూర్వ నాయకుల పోరాటంతో టీఎన్జీవో భవనాలు ఏర్పడ్డాయని అవి అంతిమంగా ప్రభుత్వ ఆస్తులుగానే ఉంటాయి తప్ప ఏఒక్కటి ఉద్యోగ సంఘాల నాయకులకు చెందవని టీఎన్జీవో సంఘం భవనాలను ప్రజల ఆస్తులుగా మాత్రమే చూస్తామని కోట్ల రూపాయల కిరాయిలు ఎక్కడ రావటం లేదని భవనాల అరకొర కిరాయిలను కేవలం సంఘ కార్యక్రమాలకోసం మాత్రమే ఖర్చుచేస్తామని వేల కోట్ల ఆస్తుల పేరిట టీఎన్జీవో సంఘాన్ని బదనాము చేస్తే సహించేసి లేదని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ సంఘమునకు ఉన్న కీర్తిని తగ్గించే వ్యక్తులు కుసంస్కారులు చేస్తున్న ఆరోపణలను మీడియా లో



ముద్రించే ముందు మా అభిప్రాయాన్ని ఒక సారి తీసుకోవాలనే ఆలోచన కూడా వెలుగు పత్రిక కు లేకపోవడం శోచనీయం అని తెలిపారు.బేషరతుగా మాపై వ్రాసిన తప్పుడు వార్తపై మా వివరణను ప్రజలకు చేరవేసే బాధ్యత వెలుగు పత్రిక తీసుకోవాలని టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ప్రజల్లో భాగమైన ఉద్యోగుల హక్కుల కోసం భరిగీసి కోట్లాడుతుందని ఎన్ని అసత్య ప్రచారాలకు తలవొగ్గదని తెలంగాణ అభివృద్ధిలో ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని హక్కులు బాధ్యతలు రెండు కండ్లుగా పోరాడే సంఘం కేవలం టీఎన్జీవో సంఘం మాత్రమే నని నిన్నగాక మొన్న వచ్చిన కొంతమంది ముద్యోగ సంఘం ముసుగులో టీఎన్జీవో సంఘం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారికి తగిన గుణపాఠం ఉద్యోగులే చెపుతారని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలోనే ఉపాధ్యాయ సంఘాలు అనేక ఉన్నప్పటికీ ప్రభుత్వం గుర్తింపుని ఇచ్చారని అలాంటిది టీఎన్జీవో సంఘంలో ఎప్పటినుండో పనిచేసేవారిని కొనసాగిస్తే వారికి కడుపుమంట ఎందుకని త్వరలోనే ముఖ్యమంత్రి ని కలిసి అన్ని విషయాలను చర్చిస్తామని ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

# షాద్‌నగర్‌లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన... జనసముద్రంగా మారిన వీధులు

**చివరి ప్రచార దినాన కాంగ్రెస్ భారీ బలం ప్రదర్శన ...పట్టణం నిండా జెండాల సందడి**

**భయం వద్దు... గెలుపు ఖాయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధీమా**

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09: షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి చివరి ఘట్టంలో కాంగ్రెస్ పార్టీ తన శక్తిని అక్షరాలా చాటుకుంది. పట్టణ వీధులన్నీ జనసంద్రంగా మారి, మువ్వన్నెల జెండాల రెపరెపలతో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఎటు చూసినా కాంగ్రెస్ నినాదాలే వినిపించాయి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ పట్టణ రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచేలా సాగింది. కార్యకర్తలు, మహిళలు, యువత, సాధారణ ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ విజయానికి మద్దతు ప్రకటించారు. **విజయోత్సాహంతో సాగిన మహా ర్యాలీ** మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పులు, నినాదాలు, జెండాల ఊపులతో ర్యాలీ సందడి చేసింది. రహదారులు కిక్కిరిసి పోవడంతో ట్రాఫిక్ సైతం నెమ్మదించింది.ఈ ర్యాలీ కేవలం ప్రచారం మాత్రమే కాకుండాడ విజయం



మాదే అనే సంకేతంగా పార్టీ శ్రేణులు భావించాయి. ఎమ్మెల్యే శంకర్ వ్యూహాత్మకంగా గత కొన్ని రోజులుగా చేపట్టిన ప్రచారం ఫలితంగా పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడిందని నేతలు చెబుతున్నారు. **భయం వద్దు... గెలుపు ఖాయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధీమా** ప్రతి వార్డులోనూ ప్రజల ఆదరణ అపారంగా ఉంది. గత రెండేళ్ల అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్‌కు బలం. ఈసారి మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. **కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం లేదు: ప్రతాప్ రెడ్డి** మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల స్పందనే మా విజయానికి నిదర్శనం.అభ్యర్థులు ప్రజల మధ్యే



ఉంటూ వారి సమస్యలు పరిష్కరించారు. ఘన విజయం సాధించి మళ్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. **అభ్యర్థుల్లో ఉత్సాహం... ప్రతిపక్షాలకు సవాల్** 28 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. చివరి రోజు నిర్వహించిన ఈ భారీ ర్యాలీ ప్రతిపక్షాలకు గట్టి సవాల్‌గా నిలిచింది. ఇంత పెద్ద స్థాయిలో ప్రజా మద్దతు ఎప్పుడూ చూడలేదని పట్టణ ప్రజలు కూడా అభిప్రాయపడుతున్నారు.రాజకీయ విశ్లేషకుల మాటల్లో ఈ జనప్రవాహం చూస్తే షాద్‌నగర్‌లో కాంగ్రెస్ గాలి స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు.షాద్‌నగర్ రాజకీయ సమీకరణాలను మార్చేసింది. కాంగ్రెస్ ర్యాలీతో శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపై, విజయ నమ్మకం మరింత బలపడింది.

# రోడ్డుషోలో ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**షాద్‌నగర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం**

**1వ వార్డు ఎంఐఎం అభ్యర్థి గౌస్ ను గెలిపించాలని విన్నపం**

**షాద్ నగర్ లో ఒకే ఒక్క సీటు ఎంఐఎంను గెలిపించండి**

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09: అన్యాయాలపై అక్రమాలపై ప్రశ్నించే గొంతుక మజ్లిస్ పార్టీ అని ఏఐఎంఐఎం పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఒకటవ వార్డులో ఎంఐఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ గౌస్ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నిర్వహించారు. ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రోడ్డు షో లో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. మొత్తం మున్సిపల్ ఎన్నికలలో ఒకే ఒక్క సీటు ఒకటవ వార్డు అని ఈ వార్డులో పోటీ చేస్తున్న గౌస్ ను గెలిపించాలని కోరారు. మనకు ఒకే ఒక సీటు ఉంది ఆ సీటును ఎట్టి పరిస్థితుల్లోనూ మజ్లీస్ ఖాతాలో వేసుకోవాలి ఈ సీటు మన గౌరవానికి మన హక్కులకు ప్రతీక అని ఐక్యంగా ఓటేస్తే గెలుపు మనదేనని మీ ఒక్క ఓటే మజ్లీస్ బలాన్ని నిర్ణయిస్తుందని ఈ వార్డులో విజయం మనదే అవుతుందని షాద్ నగర్ ప్రజలే ఇసీటు ఎంఐఎం పార్టీదే అని నిర్ణయిస్తారని ఒక్కటిగా నిలబడండి ధైర్యంగా ఓటేయండి మజ్లీస్ పార్టీని గెలిపించండి అంటూ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. అన్యాయాలు అక్రమాలు జరిగినప్పుడల్లా దేశవ్యాప్తంగా ప్రశ్నించే గొంతుక మజ్లీస్ పార్టీది అవుతుందని అన్నారు. మహిళల హిజాబ్ విషయంలో గొంతెత్తి ప్రశ్నించింది ఎంఐఎం పార్టీ అని, అదేవిధంగా త్రిబుల్ తలాక్ విషయంలో హక్కుల భంగానికి సంబంధించి ప్రశ్నించింది ఎంఐఎం పార్టీ అని అన్నారు. అభ్యర్థి గౌస్ మాట్లాడుతూ అనేక సమస్యలపై ప్రశ్నించిన దాఖలాలు ఉన్నాయని ఈ మున్సిపల్ పరిధిలో ఒకే ఒక్క సీటు తనదేనని తనను అత్యధిక వ్యాధితో గెలిపిస్తే సమస్యలపై ప్రశ్నిస్తానని న్యాయం జరుగుతాయని తెలిపారు.



# బెదిరింపులకు భయపడొద్దు.. దందాలకు కాలం చెల్లింది

- 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా..!
- మంత్రి పొంగులేటి హెచ్చరిక
- చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త..!
- 'కారు'కూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'



**తొలి అక్షరం/పాలేరు, ఫిబ్రవరి 9:** "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా.., చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త..! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. **దందాలకు కాలం చెల్లింది..** ప్రచారపర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు. **అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు.?** రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు. **ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు..** వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అత్యవసర వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్ ముందంజ

- 24x7 ఎమర్జెన్సీ, ఐసీయూ, రేడియాలజీతో వేగవంతమైన చికిత్స



**తొలి అక్షరం/హన్మకొండ,ఫిబ్రవరి 9:** అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే నిర్ధారణ మరియు సమయానికి చికిత్స ఎంతో కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రారంభం నుంచే మెడికవర్ హాస్పిటల్స్ 24 గంటల పాటు నిరంతరంగా పనిచేసే ఎమర్జెన్సీ రూమ్ (ఈ ఆర్), ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ సి యు) మరియు రేడియాలజీ సేవలను సమర్థవంతంగా అందిస్తూ, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా వేగవంతమైన చికిత్సను అందిస్తోంది. హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగం రౌండ్-ది-క్లాక్ సేవలతో అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బందితో పని చేస్తోంది. ట్రామా, గుండెపోటు, స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వంటి అత్యవసర కేసులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రియాజ్ విధానాలను అమలు చేస్తున్నారు.ఐ సీ యూ విభాగం ఆధునిక వెంటి లేటర్లు, నిరంతర మానిటరింగ్ వ్యవస్థలు, ప్రాణాధార పరికరాలతో సన్నద్ధంగా ఉండి, అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు మరియు క్రిటికల్ కేర్ సిబ్బంది ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తోంది. అదనంగా, రేడియాలజీ విభాగం కూడా 24 గంటల పాటు సీటీ, ఎం ఆర్ ఐ స్కాన్లు, డిజిటల్ ఎక్స్-రే లు, అల్ట్రా సౌండ్ వంటి వేగవంతమైన నిర్ధారణ సేవలను అందిస్తూ, వైద్యులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా సహకరిస్తోంది. ఎమర్జెన్సీ, ఐ సీ యూ మరియు రేడియాలజీ విభాగాల మధ్య సమన్వయం మెడికవర్ హాస్పిటల్స్ ప్రధాన బలంగా నిలుస్తుందని, దీని ద్వారా సమాజానికి నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడంతో పాటు రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగు పడుతున్నాయని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మీ దీపక్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్డా శాలిని కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ డా. దినేష్ కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ డా. శుష్మ ప్రియాంక కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్డా. శుషాంత్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్డా. అనిత మెడికల్ హెడ్శ్రీమతి నమ్రత సెంటర్ హెడ్ పాల్గొన్నారు.

# చికోటి ప్రవీణ్ ఎంట్రీతో షాద్‌నగర్ రాజకీయాలు హీట్... 10వ వార్డులో బీజేపీ గెలుపు గాలి

**బీజేపీ ప్రచారానికి ఊపు..భాగ్యలక్ష్మి విజయం ఖాయం అంటున్న కమలనాథులు**








**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల సమరంలో కొత్త మలుపు తిరిగింది. ఇప్పటివరకు నిశ్శబ్దంగా సాగిన ప్రచారం ఒక్కసారిగా జోరందుకుంది. కారణంఢ బీజేపీ నేత చికోటి ప్రవీణ్ రాక. ఆయన ఎంట్రీతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయని పట్టణంలో చర్చ నడుస్తోంది.బీజేపీ బలపర్చిన అభ్యర్థుల ప్రచారానికి మద్దతుగా షాద్‌నగర్ చేరుకున్న చికోటి ప్రవీణ్‌కు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో సత్కరించి పార్టీ శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశాయి.ఆయన రాకతో ప్రచార వేదిక ఒక్కసారిగా ఉత్సాహంతో నిండిపోయింది.జనసంద్రంగా మారిన 10వ వార్డుప్రచార ర్యాలీలో చికోటి ప్రవీణ్ పాల్గొనడంతో 10వ వార్డు రహదారులు జనంతో కిక్కిరిశాయి. మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీజేపీకి మద్దతుగా నినాదాలు చేశారు. కమలం జెండాలు రెపరెపలాడుతుండగా వాతావరణం పండుగను తలపించింది.ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికీ వెళ్లిన చికోటి ప్రవీణ్, బీజేపీ అభ్యర్థి భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.**భాగ్యలక్ష్మి గెలుపును ఎవరూ ఆపలేరు: చికోటి ప్రవీణ్** ప్రచారంలో భాగంగా మాట్లాడిన చికోటి ప్రవీణ్ ,భాగ్యలక్ష్మి గెలుపు తథ్యం. ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలే బీజేపీకి బలం అని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.సీనియర్ నేతలతో కలసి శక్తి ప్రదర్శనఈ ప్రచారంలో సీనియర్ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.నేతలందరూ కలసి నిర్వహించిన ర్యాలీ బీజేపీ శక్తి ప్రదర్శనగా నిలిచింది. **డిఅభ్యర్థిలో ధీమాఢ ప్రత్యర్థుల్లో టెన్షన్** 10వ వార్డులో బీజేపీ అభ్యర్థి భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్ గెలుపుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. చికోటి ప్రవీణ్ రాకతో ప్రచారం మరింత వేగం పుంజుకోవడంతో ప్రత్యర్థి పార్టీల్లో ఆందోళన నెలకొంది.రాజకీయ విశ్లేషకుల మాటల్లో, చికోటి ప్రవీణ్ ర్యాలీ తర్వాత 10వ వార్డులో బీజేపీ గాలి స్పష్టంగా కనిపిస్తోంది" అని అభిప్రాయ పడుతున్నారు.మొత్తానికి ఒక్క నాయకుడి రాకతో ప్రచారం ఎలా మారుతుందో షాద్‌నగర్ 10వ వార్డు చూపించింది.ఇప్పుడు అందరి చూపు ఫలితాల పైనే ఉంది.కమలంవికసిస్తుందా?అన్నదిత్వరలో తేలనుంది.

# 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బంధు సుజాత క్రాంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్....



**తొలి అక్షరం/చిట్యాల, ఫిబ్రవరి 9 :** ఈరోజు 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బంధు సుజాత క్రాంతి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది . ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలలో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ యువజన నాయకత్వంలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యల పరిష్కార కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన సందర్భాలు అనేకంఉన్నాయి ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల కోసం పనిచేస్తున్న బంధు సుజాత క్రాంతి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కౌన్సిలికి పంపించాలని జవహర్ నగర్ కాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తా ఉన్నాను నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్లో వినిపించడం కోసం బందు సుజాతను గెలిపించాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని అధికార పార్టీ హామీలకు ప్రలోభాలకు లొంగకుండా ప్రతిపక్ష పార్టీ హామీలకు ప్రలోభాలకు లొంగకుండా బందు సుజాతను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తూ గెలిచిన ఓడిన ప్రజలలో ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంది అన్నారు ఏ ఐసీసీ టి యు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియల్ బంధు క్రాంతి శ్రీకాంత్ ప్రజలు పాల్గొన్నారు

# కిట్స్ వరంగల్ సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దుంపేటి నవీన్ కుమార్‌కు డాక్టరేట్

**తొలి అక్షరం/హన్మకొండ,ఫిబ్రవరి 9:** వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యు) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న దుంపేటి నవీన్ కుమార్ కు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ (పీహెచ్ డి) డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, దుంపేటి నవీన్ కుమార్ తన పీహెచ్ డి థీసిస్ ను ప్రైవేట్ బ్లాక్ చైన్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ మేనేజ్‌మెంట్ అండ్ ఫ్రాడ్ ప్రివెన్షన్ అనే శీర్షికతో సమర్పించినట్లు తెలిపారు. ఆయన తన పరిశోధనను ఉస్మానియా విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న సిబిఐటి లోని ఏఐ, డీఎస్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రాధిక పర్య వేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన చేసిన డాక్టరల్ పరిశోధనలో భాగంగా, హైపర్లెడ్జర్ ఫ్యాబ్రిక్ ఆధారంగా హైబ్రిడ్ పర్మిషన్ బ్లాక్చైన్ ఫ్రేమ్వర్క్ రూప కల్పన చేసి అభివృద్ధి చేశారు. ఈ వ్యవస్థ ద్వారా దీని ద్వారా నకిలీ సర్టిఫికెట్ నివారణ, డేటా సమగ్రత పరిరక్షణ, అలాగే ఉద్యోగ దాతలు మరియు సంస్థలు తక్షణమే సర్టిఫికెట్లను ధృవీకరించే అవకాశం కలుగుతుంది. ఈ ప్రతిపాదిత వ్యవస్థలో బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐఓటీ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ, క్యూ ఆర్ కోడ్ ఆధారిత ధృవీకరణ, డిజిటల్ సంతకాలు మరియు ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేశారు.అభివృద్ధి చేసిన ఈ ఫ్రేమ్వర్క్ సంప్రదాయ కేంద్రీకృత సర్టిఫికెట్ నిర్వహణ వ్యవస్థల్లో ఉన్న డేటా మార్పిడి, సింగిల్ పాయింట్ ఆఫ్ ఫెయిల్యూర్, ధృవీకరణలో ఆలస్యం, పారదర్శకత లోపం వంటి ప్రధాన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది. అపాచీ జెమీటర్ ద్వారా నిర్వహించిన పనితీరు పరీక్షల్లో, ఈ వ్యవస్థ అధిక థ్రూపుట్, తక్కువ ఎరర్ రేటు, తక్కువ మెమరీ వినియోగం సాధించి, ప్రస్తుతం ఉన్న సర్టిఫికెట్ ధృవీకరణ మోడళ్ల కంటే మెరుగైన ఫలితాలను చూపినట్లు తెలిపారు.తన పరిశోధన కాలంలో దుంపేటి నవీన్ కుమార్ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ప్రముఖ జర్నల్స్ మరియు సదస్సుల్లో పరిశోధనా పత్రాలను ప్రచురించి, బ్లాక్ చైన్ టెక్నాలజీ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాలకు విశేషంగా దోహదపడ్డారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు అల్లూరి సత్యనారాయణ రాజు, అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, బ్లాక్ చైన్ టెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగపడే, అన్వయించదగిన పరిశోధన నిర్వహించినందుకు దుంపేటి నవీన్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా డీన్ (అకడమిక్ అఫైర్స్) ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, సిఎస్‌ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కళాశాల డీన్లు, విభాగాధి పతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి ఉస్మానియా విశ్వ విద్యాలయం ద్వారా పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా దుంపేటి నవీన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# మున్సిపల్ ఎన్నికల మూలంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాల మూసివేత




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 09:** మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్న 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ జి. సుధీర్ బాబు, ఐపిఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం, 1968 లోని సెక్షన్ 20 ప్రకారం, కమిషనరేట్ పరిధిలోని ఈ క్రింది ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై నిషేధం విధించడమైనది: **నిషేధం అమలులో ఉండే ప్రాంతాలు:** ఆమన్ గల్, ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, చేవెళ్ల, శంకర్ పల్లి మరియు మొయినాబాద్ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని కల్లు దుకాణాలు, వైన్ షాపులు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు. **మూసివేత సమయాలు:** పోలింగ్ సందర్భంగా: 09.02.2026 సాయంత్రం 5.00 గంటల నుండి, 11.02.2026 సాయంత్రం 5.00 గంటల వరకు (పోలింగ్ ముగిసే వరకు) మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయబడతాయి. కౌంటింగ్ రోజున: 13.02.2026 ఉదయం 06.00 గంటల నుండి, ఓట్ల లెక్కింపు పూర్తయి ఫలితాలు వెల్లడయ్యే వరకు నిషేధం కొనసాగుతుంది. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ ఆఫ్ పోలీస్ హెచ్చరించారు.


తొర్రూరు మున్సిపాలిటీ సీపీఐ పార్టీ బలపర్చిన
5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న
శ్రీ చాపల బాపురెడ్డి గారి
సీరియల్ నెం.2
చెయ్యి
గుర్తుకే మీ అమూల్యమైన
ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థన
పోలింగ్ తేది : 11-02-2026
ఉ॥ 7 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు